సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

9705347494

నంబర్‌ను సంప్రదించండి

కను'మురుగు'

నాడు: చిన్న వర్షానికే కాలువలు పొంగేవి.. డ్రైనేజీల నుంచి వ్యర్థాలు నరాసరి రహదారుల పైకి వచ్చేవి. ఒక్కోసారి ఇళ్లను కూడా మురుగు ముంచెత్తేది. అస్తవ్యస్త గెడ్డలు, డ్రైనేజీలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండేది. దోమలు, ఈగలతో అంటువ్యాధులతో ప్రజలు బాధపడేవారు.

నేడు: ఎంత పెద్ద తుపాను వచ్చినా భయం లేదు.. మురుగు సాఫీగా పారేలా చర్యలు చేపట్టింది ప్రభుత్వం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఏర్పడిన తరువాత కాలువలు, డ్రైనేజీలకు మహర్దశ ఏర్పడింది. కోట్లాది రూపాయలతో మరమ్మతులు, ఆధునికీకరణ చేపట్టింది. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- కాలువల నిర్మాణంతో ఏళ్ల తరబడి ముంపు బాధలకు చెక్
- రూ.కోట్లతో మురుగు సమస్యకు పరిష్కారం



ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వద్ద డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణం : రూ.1.99 కోట్లు	ఎన్ని మీటర్ల మేర : 705
వసంత విహార్ వద్ద డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణం : రూ.1.99 కోట్లు	ఎన్ని మీటర్ల మేర : 630
బక్కన్నపాలెం-పీఎం పాలెం వద్ద డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణం : రూ.97.26 లక్షలు	ఎన్ని మీటర్ల మేర : 330
భవవాన్‌దాస్ కాలనీ సమీపంలో డ్రైన్లు, గెడ్డ, వంతెన నిర్మాణం : రూ.72.75 లక్షలు	ఎన్ని మీటర్ల మేర : 130
మిథిలాపురి వుడా కాలనీ సమీపంలో డ్రైన్లు, కల్వర్టు నిర్మాణం : రూ.78.60 లక్షలు	ఎన్ని మీటర్ల మేర : 425

మధురవాడ: భారీ స్థాయి రోడ్లు, భవనాలు, పార్కులు, వంతెనల నిర్మాణమే కాదు నిత్యం మురుగు పారి, వర్షం వచ్చినప్పుడు ముంపు గురికాకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేసే కల్వర్టులు, డ్రైన్‌లు నిర్మాణాలను కూడా గత పాలకులు పట్టించుకలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన నాలుగున్నరేళ్లలో రెండు వార్డుల్లోనే కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టింది. దీంతో ఏళ్ల నాటి ఇబ్బందులకు తెరపడిందని మధురవాడ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి రూ.70లక్షలు పైబడి చేపట్టిన కొన్ని పనులు ఇలా ఉన్నాయి.


భగవాన్ దాస్ కాలనీలో రేవళ్లపాలెం వరకు నిర్మించిన కాలువ

1 జీవీఎంసీ 6వ వార్డు వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వెనుక రూ.కోటి99 లక్షల 26వేలతో 705 మీటర్లు మేర డ్రైన్లు, పలు కల్వర్టులు నిర్మించారు. క్రికెట్ స్టేడియం నిర్మాణం జరిగిన తర్వాత చాలా వరకు గెడ్డలు, కాలవులు కప్పేయడంతో చిన్న పాటి వర్షం కురిసినా క్రికెట్ స్టేడియం చుట్టు పక్కల ప్రాంతాలతో హైవేకు ఆనుకుని ప్రాంతాలు జలమయయ్యేవి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు.

2 జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది వసంత విహార్ అపార్ట్‌మెంట్ సమీపంలోని ప్రశాంతి నగర్ నుంచి సాయిరాం కాలనీ వరకు 630 మీటర్లు మేర డ్రైన్‌లు, రెండు వంతెనలు, మరి కొన్ని కల్వర్టులు నిర్మించారు. మొత్తం రూ.కోటి 99లక్షల16 వేలతో వీటిని నిర్మించారు.

- ఈ పనులు చేపట్టక ముందు జీసీసీ లే అవుట్‌లోని పలు నివాస స్థలాలు ప్లాట్‌లు మురుగులో మునిగేవి. దీంతో ఉద్యోగులు ఇళ్ల నిర్మాణం చేసుకోలేకపోయారు. మధురవాడ గాయత్రి ఇంజినీరింగ్ కళాశాల వైపునకు వెళ్లే పలు లే అవుట్ కాలనీల వాసులు కూడా కల్వర్టులు లో లెవల్‌లో ఉండడంతో వర్షానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు.

3 జీవీఎంసీ 6వ వార్డు బక్కన్నపాలెం-పీఎం పాలెం మధ్య ఉన్న సౌండ్ అండ్ సౌండ్ లే అవుట్‌లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.97.26లక్షతో 330 మీటర్లు మేర డ్రైన్, పలు కల్వర్టులు నిర్మించారు. గతంలో ఈ ప్రాంతం మొత్తం మురుగుతో నిండి ఉండేది. వర్షం పడితే పెద్ద చెరువులా మారేది. స్థానికులు అనేక ఏళ్లుగా అధికార యంత్రాంగం, నాయకులు చుట్టూ తిరిగినా గత ప్రభుత్వ హయాంలో ప్రయోజనం లేక పోయింది. ప్రస్తుతం డ్రైన్లు, కల్వర్టులు నిర్మించడంతో సమస్య తీరింది.

4 జీవీఎంసీ 6వ వార్డు భగవాన్‌దాస్ కాలనీలో రేవళ్లపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు దగ్గర వంతెన, 130 మీటర్లు మేర డ్రైన్ రూ.72.75లక్షలతో నిర్మించారు. ఇక్కడ గెడ్డ మురుగు, వర్షం నీరు తరచూ కాలనీతో పాటు పరిసర ప్రాంతాలలోకి ప్రవహించేది. పైగా మాస్టర్ ప్లాన్ రోడ్డులో ఉన్న వంతెన కూడా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. ఇప్పుడు ప్రాంతం మొత్తం రూపురేఖలు మారిపోయాయి. మురుగు సమస్య పూర్తిగా సమసిపోయింది.

5 జీవీఎంసీ 7వ వార్డు మిథిలాపురి వుడా కాలనీలోని ఎంవీవీ అపార్ట్‌మెంట్ వద్ద భారీ కల్వర్టు, ఎన్‌జీజీవోస్ కాలనీలో వరకు రూ.78.60 లక్షలతో 425 మీటర్లు మేర డ్రైన్లు, కల్వర్టులు నిర్మించారు. పదేళ్లుగా ఈ ప్రాంత వాసులు మురుగు సమస్యతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. మురునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండడంతో సమస్యలు ఎదురయ్యేవి. ప్రస్తుత ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. మురుగు సమస్య లేకుండా చర్యలు తీసుకుంది.

'ఆనంద'పురం

18 సచివాలయాల పరిధిలో రూ.3.70 కోట్లతో కాలువల నిర్మాణం

ఆనందపురం : మండలంలోని వివిధ గ్రామాలలో పెద్ద ఎత్తున సిమ్మెంట్ కాలువలు నిర్మించడంతో ఎప్పటి నుంచో ఉన్న మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆనందపురం మండలంలో 18 సచివాలయాల పరిధిలో రూ.3.70 కోట్లతో 101 సిమ్మెంట్ కాలువలను నిర్మించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వాటిపై దృష్టి సారించి ప్రత్యేక నిధులు విడుదల చేయడంతో చకచకా పనులు పూర్తయ్యాయి. ముఖ్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి సచివాలయానికి రూ.20 లక్షలు విడుదల కావడంతో గ్రామీణ ప్రాంతాలకు ఎంతో మేలు జరిగింది.


భీమన్నదొరపాలెంలో నిర్మించిన కాలువ

ఇబ్బందులు తప్పాయి



కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డును అనుకునే సరైన కల్వర్టు, డ్రైనేజీ వ్యవస్థ లేక చాలా ఇబ్బందులు పడేవాళ్లం. చిన్నపాటి వర్షం వచ్చినా కాలువలో మురుగు, వర్షం నీరు ఏకమై నివాసాల్లోకి వచ్చేంది. పైగా ఈ రోడ్డులో కూడా రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం. వసంత విహార్ వద్ద వంతెన, డ్రైన్ నిర్మించడంతో చాలా ఇబ్బందులు తప్పాయి. – కొత్తకోట కుమారి, గృహిణి, ప్రశాంతినగర్


బక్కన్నపాలెంలో నిర్మించిన కల్వర్టు

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



ఓ వైపు సంక్షేమ పథకాలు అందుకుంటున్నాం. మరోవైపు ఏళ్ల తరబడి సమస్యలూ పరిష్కారమయ్యాయి. రిక్షా కాలనీని ఆనుకుని గెడ్డకు రెండు వైపులా ఆర్‌సీసీ గోడలు, కాలనీకి వచ్చే దారిలో వసంత విహార్ వద్ద వంతెన నిర్మించారు. దీంతో చాలా సమస్యలు పరిష్కారమయ్యాయి. గత ప్రభుత్వాలు హామీలతో సరిపెడితే..ఈ ప్రభుత్వం అభివృద్ధి చేసి చూపిస్తోంది. ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.

– మంగమ్మ, రిక్షా కాలనీ, మధురవాడ

క్లుప్తంగా

గోమాతలను పరిరక్షించుకోవాలి

తగరపువలస: గోమాతలను పరిరక్షించుకుని వాటి ద్వారా వచ్చే పంచగవ్యాలతో లాభసాటి వ్యవసాయం చేసుకోవచ్చని గ్రామ వికాస రాష్ట్ర సమితి ప్రముఖ్ తిరుపతయ్య అన్నారు. శనివారం ఆయన భీమిలి మండలం బోడమెట్టపాలెంలోని శ్రీకార్యసిద్ధి మహాగణపతి, శ్రీభువనేశ్వరీదేవి ఆలయాలను సందర్శించారు. అనంతరం మజ్జిపేటలోని అయ్యప్ప సేవాపీఠాన్ని సందర్శించారు. ఈయనకు సమితి జిల్లా ప్రముఖ్ గాడు వెంకటప్పడు, శింగనబంద సర్పంచ్‌లు గాడు వెంకటనారాయణ, కర్రి రమణ, మజ్జి వెంకటరావు, పూసర్ల రాము, సురాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌ఏ సీఏసీబీఐ జాతీయ కార్యదర్శిగా సురేష్



మధురవాడ: నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా సంస్థ నేషనల్ జనరల్ సెక్రటరీగా మధురవాడకు చెంది బొడ్డేపల్లి సురేష్ నియమితులయ్యారు. ఈ సంస్థ ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ కేఎస్ జ్యోతిశ్వరరెడ్డి నుంచి ఈ మేరకు నియామక పత్రం అందుకున్నారు.

లింగ వివక్షకు వ్యతిరేకంగా ర్యాలీ

పద్మనాభం: లింగ వివక్షకు వ్యతిరేకంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శనివారం స్వయం సహాయక సంఘాల సభ్యులు పద్మనాభంలో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ సూపరింటిండెంట్ పి.రాధ మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళల పట్ల వివక్ష చూపడం, గృహ హింస, బాల్య వివాహాలు చేయడం నేరమన్నారు.

నేటి నుంచి శ్రీపోలమాంబ ఉత్సవాలు

భీమునిపట్నం: భీమిలిలోని మత్స్యకారుల ఆరాధ్యదైవం శ్రీపోలమాంబ అమ్మవారి ఉత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామాభిసేవా సంఘం నాయకులు శనివారం తెలిపారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ అమ్మవారి ఉత్సవారు ఐదేళ్లకొకసారి నిర్వహిస్తామన్నారు. ఆదివారం నుంచి 29వరకు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొంటారన్నారు. గ్రామాభివృద్ధి సేవా సంఘ గౌరవాధ్యక్షుడు మైలిపల్లి షణ్ముఖరావు, అధ్యక్షుడు గంటా నూకరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లిపిల్లి నర్శింగరావు, కార్యదర్శి వాసుపల్లి కొండబాబు పాల్గొన్నారు.

మహిళలను గౌరవించాలి

ఆనందపురం : సమాజంలో నెలకొన్న లింగ వివక్షను రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు కోరారు. ఆనందపురంలో శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో లింగ వివక్షపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మజ్జి వెంకటరావు మాట్లాడుతూ సమాజంలో లింగ వివక్ష వలన మహిళలు అణచివేతకు గురవతున్నారని చెప్పారు. మహిళలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగభూషణరావు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లు, ఆఫీసు బేరర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా..ఉల్లాసంగా



అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

తగరపువలస: స్థానిక శ్రీబాసర డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్యూజన్ ఫీస్టా పేరుతో ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. శ్రీబాసర విద్యాసంస్థల చైర్మన్ పూడి రమేష్ మాట్లాడుతూ డిగ్రీ పూర్తయిన తరువాత సాధ్యమయినంత త్వరగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేజిక్కించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌ను సీఎంను చేయాలి

పద్మనాభం: మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగుతాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రేవిడి పంచాయతీ రేవిడి, రౌతులపాలెం, రౌతులపాలం కాలనీ శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల పక్షపాతి సీఎం జగన్‌మోహనరెడ్డి అన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకు సేవలందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. రౌతులపాలెం కాలనీలో జలజీవన మిషన్ నిధులు రూ.1.50 కోట్లతో ఇంటింటి కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కోన రమణ, మరగడ అప్పారావు, మజ్జి శంకర్, మల్లపురెడ్డి సత్యనారాయణ, ఈర్ల ఈశ్వరారవు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భక్తి శ్రద్ధలతో కార్తీక దీపారాధన


రామాలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు

పీఎంపాలెం: పుణ్య కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం పీఎంపాలెం మూడో బస్టాపు వద్దగల శ్రీ సీతారామస్వామి ఆలయం వద్ద మహిళలు భక్తి శ్రద్ధలతో దీపారాధన నిర్వహించారు. శంకుచక్రాల ఆకారంలో దీపాలు వెలిగించారు.

జాతీయ నెట్‌బాల్ పోటీలకు తనుశ్రీ

భీమునిపట్నం: భీమిలి సమీపంలోని కీతిన్‌పేట వద్దనున్న సన్‌స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువున్న కె.తనుశ్రీ జాతీయ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైంది. ఈనె 19 నుంచి 23వరకు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో మంచి ప్రతిభను చూపడంతో జాతీయ పోటీలకు ఎంపికైంది. శనివారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ శ్రీనివాసరావు రూ 10 వేలు చెక్కును అందజేశారు.


తనుశ్రీకి చెక్ అందజేస్తున్న శ్రీనివాసరావు

ఆకట్టుకున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాలు

కొమ్మాది: రుషికొండలోని గిరిజన సాంస్కృతిక పరిశోధనా శిక్షణా మిషన్ భవన్‌లో నిర్వహిస్తున్న గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో భాగంగా శనివారం రాష్ట్రస్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన, వ్యక్తృత్వ పోటీలు నిర్వహించారు. అరకు కాఫీ ప్రదర్శనశాలలను ఎస్టీ కమిషన్ చైర్మెన్ డీవీజీ శంకర్రావు,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చినబాబు పాల్గొన్నారు.


స్టాల్‌ను పరిశీలిస్తున్న శంకర్రావు

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటోవార్డు రామన్నపేట సాయిరవీంద్ర పాఠశాలలో సేఫ్టీ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్, శానిటేషన్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. భీమిలి ట్రాఫిక్ ఎస్‌ఐ చింతలపూడి చిరంజీవిరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బోగెల కృష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రాసి సతీష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఏపీ పరుగు

- రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం/తగరపువలస: సంక్షేమం..అభివృద్ధిలో రాష్ట్రం పరుగులుతీస్తోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మరింత అభివృద్ధి ఎక్కుమంది పేదలకు సంక్షేమం పథకాలు అందాలంటే మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావాలన్నారు. అప్పుడే రాష్ట్రానికి మంచి జరుగుతుందని, పేదలకు ఆర్థిక కష్టాలుండవని పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మూడో వార్డులో శనివారం నిర్వహించారు.గతంలో ఎప్పుడు ప్రజలు ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను, అభివృద్ధిని చూడలేదన్నారు. నాడు-నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి మళ్లీ జగన్ సీఎం కావలసిన ఎంతో ఉందన్నారు. జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, వైస్సార్‌సీపీ నాయకులు మారుపల్లి రాము, ముక్కి కృష్ణ, చెల్లూరి గౌరినాయుడు, ఎన్నింటి అచ్చిబాబు, ఆర్.ప్రభాకర్‌నాయుడు, గేదెల సత్యన్నారాయణ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.


గాంధీబొమ్మ వీధిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

రియల్ హీరో జగన్

రాష్ట్రానికి సీఎం జగనే ఎందుకు కావాలంటే వంద కారణాలు చెప్పవచ్చని అలాగే చంద్రబాబు ఎందుకు వద్దో కూడా వంద కారణాలు చెప్పవచ్చని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జీవీఎంసీ భీమిలి జోన్ ఒకటోవార్డు బాలాజీనగర్ వార్డు సచివాలయం పరిధి గాంధీబొమ్మ వీధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో బాబు వస్తే జాబు వస్తుందని జరిగిన ప్రచారంలో లోకేష్‌కు మాత్రమే మంత్రి పదవి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన నాలుగున్నరేళ్లలో 4 లక్షలమందికి సచివాలయాల ఉద్యోగాలు లభించాయన్నారు. వైద్యరంగంలో 40వేల ఉద్యోగాలు భర్తీ అయ్యాయన్నారు. నాడు-నేడు ద్వారా రూ.30వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడేలా రూపొందాయన్నారు. ఇటీవల హార్బర్‌లో అగ్నిప్రమాదం జరిగితే మూడు రోజుల్లో 80 శాతం నష్టపరిహారం కింద రూ.7.50 కోట్లు పంపిణి చేసిందన్నారు. పవన్ రూ.5వేలు వంతున మాత్రమే ఇచ్చారన్నారు. నిజమైన హీరో జగనేనని, పవన్ తెరపై మాత్రమే హీరో అన్నారు. ఓటు వేసే ముందు ప్రభుత్వం నుంచి సంక్షేమం జరిగింది అనిపిస్తేనే ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ డైరెక్టర్ అమ్మిన రామలక్ష్మణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, నాయకులు కొప్పల రమేష్, పందిరి విజయ్, చింతగుంట శివ, తమ్మిన నరసింగరావు, వెంపాడ రమణ, పాల్గొన్నారు.


ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ముత్తంశెట్టి

నవగ్రహాలకు త్రయోదశి పూజలు

పీఎంపాలెం: త్రయోదశిని పురరంచుకుని శనివారం ఈ ప్రాంతంలో ల నవగ్రహ మండపాలలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.నవదినుసులు నైవేద్యంగా సమర్పించారు. శనీశ్వరునికి తైలాభిషేకం చేశారు. కారుషెడ్ శివాలయం ఆవరణలోని నవగ్రహాల మండపంలో స్థానిక ఆలయ ప్రధాన అర్చకులు ప్రదీప్ శర్మ పూజలను పర్య వేక్షించారు.

నేడు రాధాకృష్ణుల మహోత్సవం

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గ యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాధాకృష్ణుల మహోత్సవం నిర్వహిస్తున్నట్టు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు పాలు, పెరుగు యదుమేళా కార్యక్రమాలు జరుగుతాయని అక్కరమాని వెంకటరావు, యలమంచిలి సూర్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దాలి

కొమ్మాది: విద్యార్థులు వారి సామర్థ్యాలను మెరుగు పరిచేలా తీర్చిదిద్దాలని ఎంట్రపెన్యూరల్ మైండ్‌సెట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈఎండీపీ) జిల్లా మేనేజర్ కాకర నరేష్ అన్నారు. శనివారం ఎండాడలోని జెడ్పీహెచ్ పాఠశాలలో జరుగుతున్న ఈఎండీపీ ప్రోగ్రాంను ఆయన పర్యవేక్షించారు. కార్యక్రమ ఫెసిలిటేటర్ అయిన పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, పాఠశాల హెచ్‌ఎం కె. పరిపూర్ణ, ప్రోగ్రామ్ నోడల్ ఆఫీసర్ కప్పల ప్రసాద్ పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తులు

కొమ్మాది: రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. దీంతో ఆ ప్రాంతం అంతా గోవింద నామస్మరణతో మార్మోగింది. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీవారి భక్తుల కోలాటం, అన్నమయ్య సంకీర్తనలు ఆకట్టుకున్నాయి.


అలరించిన శ్రీవారి భక్తుల కోలాటం

కరాటే పోటీల్లో ఆనందపురం విద్యార్థుల ప్రతిభ

ఆనందపురం : నగరంలోని అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో శనివారం జరిగిన కరాటే పోటీలలో ఆనందపురం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని వింగ్‌షాట్‌ఖాన్ కరాటే శిక్షణ సంస్థ కోచ్ సాయి కుమార్ తెలిపారు. 5 ఏళ్ల కేటగిరిలో టి.సాత్విక్, ఆరేళ్ల కేటగిరిలో కె.రేవంతి, తొమ్మిదేళ్ల కేటగిరిలో కోరాడ చక్రి బంగారు పతకాలు సాధించారని వివరించారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

భీమిలి ✆ 9912220753

Office mail : sakshiadvtvsp@gmail.com

సాక్షి

మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
భీమిలి
✆ 9493185214